
కల్లూరు మండలం రఘునాథగూడెంలో కోతకు వచ్చి నీట మునిగిన వరి పైరును చూపిస్తున్న రైతు

మొంథా తుఫాన్ ప్రభావం ఏపీ సరిహద్దున ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాపై తీవ్రంగా పడింది. ఫలితంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడుతున్నాయి. పంట చేతికొస్తున్న సమయంలో రైతులను నిండా ముంచింది. ఈ వానలకు వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు నీటిపాలవుతున్నాయి. అలాగే పలుచోట్ల వాగులు, చప్టాలు ఉప్పొంగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మంగళవారం రాత్రి నుంచి ఇరుజిల్లాల్లో భారీ వర్షం పడగా.. ఖమ్మం జిల్లాలో మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం ఉదయం 8:30గంటల వరకు 57.0మి.మీ సగటు వర్షపాతం నమోదయింది. ఇక బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 31.2మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కామేపల్లిలో 93.8మి.మీ, సింగరేణిలో 91.0మి.మీ, ఖమ్మం రూరల్ 89.4మి.మీ, రఘునాథపాలెం 61.8మి.మీ., కూసుమంచి 43.3మి.మీ., వర్షపాతం నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లాలో సగటున 1.34 సెంమీ వర్షపాతం నమోదుకాగా.. అత్యధికంగా అశ్వారావుపేటలో 5.24, చంద్రుగొండలో 4.82, జూలూరుపాడులో 3.76, సుజాతనగర్‌లో 3, అన్నపురెడ్డిపల్లిలో 2.82, కొత్తగూడెంలో 1.42, దమ్మపేటలో 1.32, ముల్కలపల్లిలో 1.28, లక్ష్మీదేవిపల్లిలో 1 సెంమీ వర్షపాతం నమోదైంది. కాగా బుధవారం సాయంత్రానికి భద్రాచలానికి 50 కీమీ దూరంలో తుఫాను కేంద్రీకృతమై ఉందని వస్తున్న వార్తలతో జిల్లా ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారు. రాత్రికి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న హెచ్చరికలో మరింత ఆందోళన చెందుతున్నారు.


మధిర మండలం దేశినేనిపాలెంలో మిరప తోటలో వరదనీరు


నీరు పట్టిన పత్తి


ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో నీటిపాలైన వరిపంట

# మొంథా... ముంచింది...

- రోజంతా ఈదురుగాలులతో కూడిన వాన
- వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చికి నష్టం
- చేతికందే దశలో పంటలు నీటిపాలు.. రైతుల కన్నీరు
- పలుచోట్ల పొంగిన వాగులు.. నిలిచిన రాకపోకలు
- భద్రాచలానికి 50కి.మీ దూరంలో తుఫాన్ కేంద్రీకృతం!
- భయం గుప్పిట్లో ప్రజలు


జూలూరుపాడు మండలంలో ఎర్రవాగు ఉధృతంగా ప్రవహించడంతో కొట్టుకుపోయిన లోలెవల్ వంతెన

## ఉమ్మడి జిల్లాపై తీవ్రంగా తుఫాన్ ప్రభావం

ఖమ్మం /కొత్తగూడెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భారీవర్షాల కారణంగా పలు వాగులు ఉప్పొంగాయి. కొణిజర్ల, ఏన్కూరు మండలాల మధ్య పగిడేరు నిమ్మవాగు పొంగడంతో రెండు మండలాల మధ్య రాకపోకలునిలిచాయి. ఖమ్మంరూరల్ మండలంలో తీర్థాల వద్ద చప్టాపై నీరు ప్రవహిస్తుండడంతో రూరల్ మండలంలోని మంగలిగూడెం తదితర గ్రామాలకు రాకపోకలకు నిలిచాయి. ఖమ్మం, మహబూబాబాద్‌జిల్లాలకు సరిహద్దున ఉన్న ములకలపల్లి వాగు వద్ద ఆకేరువరద ఉధృతంగా రావడంతో రాకపోకలు నిలిచాయి. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలంలో వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని వాగొడ్డుతండా- గోపాతండా గ్రామాల మధ్య ఎర్రవాగు ఉధృతంగా ప్రవహించడంతో లోలెవల్ వంతెన కొట్టుకుపోయింది. పాలేరు 23 అడుగులకు గాను 22.25 అడుగులు, వైరా 18.3అడుగులకు 18.7అడుగులు, లంకసాగర్ 16అడుగులకు15.7అడుగులకు చేరాయి. చర్లమండలంలోని తాలిపేరులో ఒక గేటును రెండు అడుగుల మేర ఎత్తి 1,416 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో మూడు గేట్లు

(మిగతా 6వ పేజీలో)

### నిమ్మవాగులో కొట్టుకుపోయిన వ్యాను

- వాహనం సహా డ్రైవర్ మురళీకృష్ణ గల్లంతు
- కొణిజర్ల- ఏన్కూరు మధ్య ఘటన
- ఆచూకీ కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు
- స్థానికులు హెచ్చరిస్తున్నా వినిపించుకోని ఫలితం


మురళీకృష్ణ (ఫైల్)

7

### పంటల నష్టంపై మంత్రి తుమ్మల ఆరా

**అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలని ఆదేశం**



మొంథా తుఫాన్‌తో నష్టపోయిన పంటల నివేదికలను సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. భారీవర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా పత్తి, వరి, తదతర పంటలకు తీవ్ర నష్టం జరిగినట్టు రైతుల నుంచి తమకు సమాచారం వస్తోందని, చేతికొచ్చే తరుణంలో పంటలు ధ్వంసమవడం ద్వారా రైతులు కూడా ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉందని, జరిగిన పంటలనష్టంపై వ్యవసాయధికారులు నివేదికలు పంపాలని ఆదేశించారు. ఉద్యాన పంటలపై కూడా అంచనాలు వేయాలని, సీసీఐకేంద్రాల్లో మార్కెట్‌యార్డుల్లో పత్తి పంట తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ఖమ్మంనగరంలో మున్నేరు వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్‌కు ఆదేశాలు జారీచేశారు. వాగులు పొంగి ప్రవహిస్తున్నందున లోలెవల్ కాజ్‌వేల వద్ద రాకపోకలు నిలిపివేయాలని, పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### కాశీలో వైభవంగా రామయ్య కల్యాణం


రామయ్య కల్యాణం నిర్వహిస్తున్న భద్రాచలం అర్చకులు

భద్రాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని కాశీ (వారణాసి) పుణ్యక్షేత్రంలో బుధవారం భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణం సంప్రదాయబద్ధంగా, వైభవంగా జరిగింది. హైదరాబాద్‌కు చెందిన శ్రీపరాశర వైదిక ఆగమశాస్త్ర వేద పరిషత్ కోరిక మేరకు రామయ్య కల్యాణాన్ని కాశీలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో కాశీ పుణ్యక్షేత్రంలో పాంచరాత్ర ఆగమశాస్త్రానికి అనుగుణంగా శ్రీసీతారామచంద్రస్వామివారి కల్యాణం భద్రాద్రి దేవస్థానం వైదిక సిబ్బంది నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి క్షేత్ర ప్రాశస్త్యం, సీతారాముల కల్యాణ విశిష్టతలను దేవస్థానం స్థానాచార్యులు కేఈ స్థలశాయి రామాయణ పారాయణదారులు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు వివరించారు. కాగా కల్యాణ ప్రక్రియను దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు అమరవాది గోపాలకృష్ణమాచార్యులు, అమరవాది మురళీకృష్ణమాచార్యులు, వేద పండితులు లింగాల రామకృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు కోటి విష్ణువర్ధనాచార్యులు, అర్చకులు అమరవాది శ్రీకాంత కృష్ణమాచార్యులు నిర్వహించారు. ఈ క్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.దామోదర్‌రావు, వైదిక పెద్దలను జ్ఞాపికలతో నిర్వాహకులు సన్మానించారు. కాగా ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకులు కత్తి శ్రీనివాసరావు, పి.రామనర్సయ్య, టి.శివ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈ కల్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడం విశేషం.

ఖమ్మంలో మున్నేరు ఉధృతి


### మున్నేరు.. ఉధృతం

- గంటల వ్యవధిలో అనూహ్యంగా పెరిగిన వరద
- ఖమ్మం వద్ద ఉదయం 11.45 గంటలకు 8.5 అడుగులు
- రాత్రి 11గంటలకు 21 అడుగులకు చేరిన ప్రవాహం
- తొలి ప్రమాద హెచ్చరిక జారీ..
- పరివాహక ప్రాంత ప్రజలను ఖాళీ చేయించిన అధికారులు
- పరిశీలించిన మేయర్, కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్
- అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశాలు

6

మొంథా తుఫాన్.. మున్నేరు ప్రాంత ప్రజలనూ హడలెత్తించింది. ఉదయం 11.45గంటల వరకు ప్రశాంతంగా ఉన్న మున్నేరు.. మధ్యాహ్నం 12గంటలకు ఒక్కసారిగా ఉప్పొంగింది. నిమిషాల వ్యవధిలో అకస్మాతుగా పెరిగిన వరదతో అటు అధికారులతో పాటు ఇటు పరివాహక ప్రాంత వాసులూ ఉరుకులు పరుగులు పెట్టారు. గతేడు లాగా ఈసారి మున్నేరు ప్రాంతం క'న్నీటి'పాలు కాకుండా జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే పరివాహక ప్రాంత వాసులను అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఖాళీ చేయించారు. మున్నేరు వరదపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి తుమ్మల కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలిచ్చారు.

- ఖమ్మం కార్పొరేషన్, ఆంధ్రజ్యోతి


ఖమ్మంలో పునరావాస కేంద్రంలో భోజనాలు చేస్తున్న మున్నేరు ముంపు వాసులు

### శిశు గృహం.. సమస్యల మయం

- మూడేళ్లు దాటినా.. ఖాళీగానే మేనేజర్ పోస్టు
- ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి



చిన్నారులు ఆశ్రయం పొందుతున్న శిశుగృహం

ఖమ్మం ఖానాపురంహవేలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : అనాథలుగా మిగిలిన చిన్నారుల వికాసానికి తోడ్పాటు అందించాల్సిన నగరంలోని శిశుగృహంలో సమస్యలు తిష్ట వేశాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిశు గృహంలో ఏకంగా మూడేళ్లకు పైనే మేనేజర్ పోస్టు ఖాళీగా ఉందంటే.. పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. ఫలితంగా ఉన్నతాధికారులు ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడిని పెంచుతున్నారు. ప్రస్తుతం శిశు గృహంలో ఐదుగురు చిన్నారులు ఉన్నారు. వారంతా సంవత్సరంలోపు చిన్నారులే.. ప్రత్యేకాధికారి లేకపోవడంతో చిన్నారుల్లో ఎక్కువగా అనారోగ్య సమస్యలు వస్తున్నా.. శిశు గృహ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. శిశు గృహ ప్రత్యేక అధికారి(మేనేజర్) పోస్టు గత మూడేళ్లకు పైగా ఖాళీగానే ఉన్న సంబంధిత అధికారులు ఎందుకు పోస్టును ఖాళీగా ఉంచుతున్నారో తెలియని పరిస్థితి. గతంలో శిశు గృహ మేనేజర్‌గా ఎంపికైన ఓ అధికారి కొన్ని నెలలకే రాజీనామా చేశారు. కారణం ఏంటో తెలియదు. అప్పటినుంచి ఇప్పటి వరకు సుమారు మూడేళ్లు దాటిపోయినా.. సంబంధిత ఉన్నతాధికారులు మేనేజర్ పోస్టుకు ఎందుకు నోటిఫికేషన్ వేయడం లేదో తెలియని పరిస్థితి. దీంతో ఉన్న సిబ్బందికి పని భారం తప్పడం లేదు. గతంలో బాలల సదనం సూపరింటెండెంట్ బాలల సదనం, శిశుగృహ బాధ్యతలు చూసేవారు. 2020, మార్చి 18న శిశు గృహానికి మేనేజర్‌ను నియమించారు. దీంతో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని అంతా భావించారు. కానీ ప్రత్యేక అధికారి కొన్ని నెలల పాటు విధులు నిర్వర్తించి.. ఆ తర్వాత రాజీనామా చేసి వెళ్లిపోయారు. అప్పట్లో ఆ అధికారిపై పలు ఆరోపణలు రావడమే ఇందుకు కారణం. ఆ మేనేజర్ రాజీనామా చేసిన తరువాత మరో మేనేజర్ వచ్చినా.. ఆమె కూడా ఎక్కువ రోజులు విధులు నిర్వహించకుండానే రాజీనామా చేశారు. శిశుగృహ మేనేజర్లు ఎందుకు రాజీనామాలు చేస్తున్నారో తెలుసుకొని సమస్యలను పరిష్కరించాల్సిన అప్పటి ఆ శాఖ ఉన్నతాధికారి.. ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తాయి. అనంతరం డీడబ్ల్యూవోగా విధుల్లో చేరిన అధికారి శిశు గృహ మేనేజర్ పోస్టును ఖాళీగానే ఉంచుతూ వచ్చారు. ఇకనైనా అధికారులు శిశుగృహంలో పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేసి.. సమస్యలు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్‌పై దాడి

**అది దుర్మార్గపు చర్య..**
**రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులే..**
**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ**

ఖమ్మంచర్చికాంపౌండ్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్‌పై దాడి చేశారని, అది ఓ దుర్మార్గపు చర్య అని, రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులుగా మిగులుతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం వచ్చిన ఆయన నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులపై ఇప్పటికీ వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

గుతూనే ఉన్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై బూటుతో దాడి జరిగి మూడువారాలు గడుస్తున్నా అన్ని వ్యవస్థలు మౌనంగా ఉన్నాయన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించనట్లేనన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారని, చట్టాలకు విలువ ఇవ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టంచేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి, న్యాయ వ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబరు 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాదులో నిరసన ర్యాలీ జరుగుతుందని, కుల, మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కందికట్ల విజయ్, తూరుగంటి అంజయ్య, కూరపాటి సునిల్, చిలక నాగరాజు, తూరుగంటి రాము, తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ జరిమానాతో అక్రమ ఇసుకాసురుల్లో దడ

**అక్రమ ఇసుకరవాణ చేసిన 8 ట్రాక్టర్లకు రూ. 3,53,160 జరిమానా**
**ఆళ్లపల్లి రేంజి అధికారి వివరాలు వెల్లడి**

ఆళ్లపల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తూ అటవీశాఖ అధికారులకు పట్టుబడిన ఎనిమిది ట్రాక్టర్లకు బుధవారం అటవీశాఖ అధికారులు విధించిన జరిమానాతో ఇసుకాసురులకు దడ పుట్టింది. ఈనెల 6న ఆళ్లపల్లి రేంజీలోని రాయిపాడు, అనంతోగు పరిధిలోని కిన్నెరసాని నుంచి ఇల్లెందు నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అంటూ అక్రమంగా ఇసుక తొలకాలు జరుపుతున్న ఎనిమిది ట్రాక్టర్లను ఆళ్లపల్లి అటవీశాఖ అధికారులు పట్టుకోగా, సరైన పత్రాలు, కూపన్లు లేకపోవడంతో సీజ్ చేశారు. కాగా పంచనామా నిర్వహించి, చట్టపరమైన ప్రక్రియ పూర్తిచేసి బుధవారం ఒక్కో ట్రాక్టర్‌కు రూ.44,145లు


జరిమానా విధించిన ఇసుక ట్రాక్టర్లు

చొప్పున ఎనిమిది ట్రాక్టర్లకు రూ.3,53,160లు జరిమాన విధించి ట్రాక్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి రేంజర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆళ్లపల్లి రేంజీ పరిధిలో అక్రమ ఇసుక, కలప రవాణా చేస్తే సహించేదిలేదని, చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన వారిని పట్టుకుని, జరిమానా పెద్దమొత్తంలో విధించడం ఇదే మొదటిసారి కావడంతో రేంజర్‌ను పలువురు అభినందించారు.

## హాకీ మైదానం ఏర్పాటుకు నిర్ణయం

**అక్కడి 78 చెట్లకు 3న వేలం పాట : డీవైఎస్‌వో పరంధామరెడ్డి**

చుంచుపల్లి, అక్టోబరు29(ఆంధ్రజ్యోతి): లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక భాగంలో హాకీ మైదానం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి (డీవైఎస్‌వో) పరంధామరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక మైదానం ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో ఉన్న ఐదు రకాల 78 మొక్కలు ఉన్నాయని, వీటిని బహిరంగ వేలం వేసి నిర్వహించి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అటవీశాఖ అధికారులు అనుమతితో ఈ వేలం పాటను నవంబరు 3 సాయంత్రం నాలుగు గంటలకు శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర పూర్తి వివరాలకు భద్రాద్రి ఐడీవోసీలోని జి-19 నందు గల యువజన క్రీడల కార్యాలయాన్ని సంప్రదించాలని డీవైఎస్‌వో కోరారు.

## తూరుబాకలో చోరీపై ఫిర్యాదు

దుమ్ముగూడెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):తన ఇంట్లో దాచి ఉంచిన రూ.55 వేల నగదుతోపాటు రూ.15వేల విలువగల మొబైల్‌ఫోన్ చోరీకు గురైందని తూరుబాకకు చెందిన చికెన్ వ్యాపారి మోతుకూరి స్వప్న బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం తెల్లవారుజామున 1.30 సమయంలో తాను మూత్రవిసర్జనకు వెళ్లగా గుర్తు తెలియని వ్యకి తన ఇంట్లోకి ప్రవేశించి వ్యాపారం కోసం ఇంట్లో దాచిన నగదుతోపాటు మొబైల్‌ఫోన్‌ను దొంగిలించి తన కళ్ల ఎదుటే పారిపోయాడని తెలిపారు.

## వాహనం బోల్తా..



భద్రాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం పట్టణంలో బుధవారం చర్ల నుంచి కొత్తగూడెం వెళ్తున్న బొలోరో వాహనం బస్టాండు సమీపంలో పల్టీ కొట్టింది. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో జేసీబీ సహాయంతో పల్టీకొట్టిన బొలోరో వాహనంను పైకి లేపారు.

## కొత్తగూడెంలో కొత్త బస్టాండ్ నిర్మించాలి

**సీపీఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు**
**బస్టాండ్ వద్ద సీపీఎం నాయకుల ధర్నా**
**పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు29(ఆంధ్రజ్యోతి): శిథిలావస్థకు చేరిన కొత్తగూడెం ఆర్టీసీ పాత బస్టాండ్ స్థానంలో కొత్త బస్టాండ్ భవనాన్ని నిర్మించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా బుధవారం నిర్వహించారు. పట్టణం కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండ్ శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉందని , దీని వలన బస్టాండ్‌లో పని చేసే సిబ్బంది, ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే భవనం కురుస్తుందని, పై కప్పు పెచ్చులు ఊడిపోతున్నాయని, గోడలు బీటలు బారుతున్నాయని అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శిథిలావస్థకు చేరిన పాత భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ కేటాయించిన రూ.14 కోట్లు ఎందుకు ఖర్చు పెట్టలేదని ప్రశ్నించారు. బస్టాండ్ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని, జిల్లా కేంద్ర బస్టాండ్‌గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రాఫిక్ ఇన్‌చార్జ్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. పోలీసులు ధర్నాలో ఉన్న నాయకులను అరెస్ట్ చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, నాయకులు వై.వెంకటేశ్వరరావు, జి.రాజారావు, అభిమన్యు, జలాల్, సతీష్, సలీం, రాములు, సంధ్య, రఘు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో నిరసన ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

## డీఎంఎల్‌టీ, డీడీటీ కోర్సుల దరఖాస్తుకు గడువు పొడిగింపు

**కొత్తగూడెం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీహరిరావు**

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డీఎంఎల్‌టీ, డీడీటీ కోర్సులు చదివేందుకు దరఖాస్తుల గడువు నవంబర్ 27వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీహరిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పారామెడికల్ బోర్డు వారి నోటిఫికేషన్ ప్రకారం 2025-26 ఏడాదికి గాను కొత్తగూడెం మెడికల్ కళాశాలలో డీఎంఎల్‌టీ -30 సీట్లు, డిప్లమా ఇన్ దయాలసిస్ టెక్నీషియన్ (డీడీటీ) - 30 సీట్లు భర్తీకై అర్హులైన ఇంటర్మీడియట్ బైపీసీ పూర్తి చేసిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను మెడికల్ కళాశాలలో అందజేయవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య

మణుగూరు టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ముత్యాలమ్మనగర్ గ్రామానికి చెందిన మాలెం శ్రీనివాస్(40) ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగుచూసింది. మణుగూరు ఎస్‌ఐ నగేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజువారీ కూలి పనిచేసుకుని జీవించే శ్రీనివాస్ మద్యానికి బానిసయ్యాడు. దీంతో ప్రతిరోజూ భార్య దుర్గాదేవితో ఘర్షణ పడేవాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం భార్య దుర్గాదేవి పుట్టింటికి వెళ్లింది. తన పిల్లలు ఇద్దరినీ హాస్టల్ చేర్పించాడు. భార్య పుట్టింటినుంచి రావడం లేదని మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో రెండు రోజుల క్రితం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెందాడు. శ్రీనివాస్ ఇంటి పరిసరాల్లో దుర్వాస వస్తుండటంతో అనుమానం వచ్చి స్థానికులు పరిశీలించగా శ్రీనివాస్ మృతదేహం కనిపించింది. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.కిరణ్‌కుమార్ వ్యక్తికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్‌కు చెందిన పిప్పళ్ల సుమంత ఫిర్యాదు ప్రకారం తన అక్క రాజేశ్వరికి డోర్నకల్ మండలం చిక్కుడు గ్రామానికి చెందిన కొలిపాక అశోక్‌తో సుమారు 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహం అయిన కొద్దిరోజులకు తన అక్క, బావ పాల్వంచ మండలం మంచి కంటినగర్‌లో ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్నారు. గతకొద్దిరోజులుగా ఆమె అక్క ఎదురింటిల్లో ఉండే మాచర్ల ఏసుబాబుతో ఫోన్‌లో అధికంగా మాట్లాడుతున్నదని తన భర్త పెద్ద మనుషులతో కూర్చోబెట్టి సర్దిచెప్పించారు. అయినప్పటికీ భర్త అశోక్ తన భార్యతో మాట్లాడడం మానేయమని మాచర్ల యేసుబాబుతో చెప్పినా వినలేదు. అతను తన భార్యను తీసుకుని పోతానని మాచర్ల ఏసుబాబు అశోక్‌తో చెప్పాడని ఆ అనుమానముతో 2019 నవంబర్ 5న భార్యను రాడ్డుతో తలపై కొట్టగా రక్తం మడుగులో పడిఉంది. సుమలత అక్కకు ఫోను చేసినప్పటికీ ఎవరూ ఫోన్ ఎత్తనందున భావకు ఫోన్‌చేసినా ఎత్తనందున అశోక్ తమ్ముడగు శ్రీనాథ్‌కు తెలపగా అతను భూక్య కోటేశ్వరరావు అనే వ్యక్తిని పంపించి చూడగా తన అక్క రాజేశ్వరి రక్తపు మడుగులో ఉందని, బావ అశోక్ ఉరి వేసుకున్నాడని తెలిపాడు. సుమలత వచ్చిచూసి అక్కను పాల్వంచ ప్రభుత్వ హాస్పటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. దీంతో మాచర్ల ఏసుబాబుపై పాల్వంచ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్‌ఐ జె.ప్రవీణ్ కేసు నమోదుచేశాడు. సర్కిల్‌ఇన్‌స్పెక్టర్లు ఎం.అబ్బయ్య, పి.నవీన్‌లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. 16 మంది సాక్షులను విచారించి ఏసుబాబుపై నేరము రుజువు కాగా, ఏడు ఏళ్ల కఠిన కారాగార శిక్ష రూ.10000 జరిమాన చెల్లించాలి. మూడు నెలల సాధారణ శిక్షణ విధిస్తూ కోర్టులో తీర్పు చెప్పారు.



నిందితులను చూపుతున్న పోలీసులు

**నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో..**

## రూ. 10లక్షల ఎల్‌ఐసీ సొమ్ము స్వాహా

**నలుగురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

భద్రాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం ద్వారా ఎల్‌ఐసీని మోసం చేసి రూ.10లక్షలను కాజేసిన నలుగురిని భద్రాచలం సీఐ నాగరాజు అరెస్టు చేసి బుధవారం న్యాయస్థానంలో హాజరు పరిచారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఏఎస్పీ కథనం మేరకు.. బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన భూక్యా శ్రీరాములు పేరుతో ఉన్న ఎల్‌ఐసీ సొమ్మును కాజేసేందుకు పథకం పన్నారు. ఈ క్రమంలో శ్రీరాములు, అతని భార్య భూక్యా రాధతో పాటు భూక్య లక్ష్మణ్, నాగినేని ప్రోలుకు చెందిన ఎల్‌ఐసీ ఏజెంట్ షేక్ యాకూబ్ పాషాలు శ్రీరాములు పేరిట నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించారు. ఆ తర్వాత ఎల్‌ఐసీ నుంచి వచ్చిన రూ.10లక్షల నగదును తీసుకున్నారు. అనంతరం ఆ సొమ్మును వాటాలుగా పంచుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎల్‌ఐసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేయడంతో పాటు మరికొంత మంది ప్రమేయంపై కూడా విచారణ నిర్వహిస్తున్నట్టు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐ నాగరాజు తెలిపారు.

## దంసలాపురం వాసి చిరంజీవికి డాక్టరేట్

ఖమ్మంఖానాపురంహవేలి,అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : నగరంలోని ధంసలాపురం కొత్త కాలనీ కి చెందిన వంగూరి చిరంజీవికి కంప్యూటర్ సైన్స్ అం డ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టాను సాధించారు. స్కైలబుల్ ఏఐ: డిజైనింగ్ ఎఫిసియెంట్ మోడల్స్ ఫర్ బిగ్ డేటా అనలిటిక్స్ రిలేవంట్ ఫ ర్ ది ఎరా ఆఫ్ ఎవర్ గ్రోయింగ్ డేటా సెట్స్ అనే అంశంపై డాక్టర్ విక్రమ్ సింగ్ రాథోర్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధన పత్రంతో ఉత్తర్‌ప్రదేశ్ కు చెందిన జె.యస్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినట్లు చిరంజీవి తెలియజేశారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న చిరంజీవి డాక్టరేట్ సాధించడంతో కాలనీ వాసులతో పాటు స్థానిక కార్పోరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, 21 వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీషా అంజిరెడ్డిలు అతన్ని అభినందించారు.


చిరంజీవి

## మాదారంలో పేకాట స్థావరంపై దాడి

ములకలపల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదారం గ్రామంలో ఓ పేకాట స్థావరంపై ములకలపల్లి పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు పట్టుబడ్డాడు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.5150 నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుప్రసాద్ తెలిపారు. ఎవరైనా జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# మున్నేరు ఉధృతం

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ ప్రభావంతో మున్నేరు ఒక్కసారిగా ఉప్పొంగింది. కొన్ని గంటల వ్యవధిలోనే మున్నేరుకు వరద ఉధృతి పెరగడంతో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కమిషనర్ అభిషేక్ అగస్త్య అప్రమత్తమయ్యారు. పోలీసు, ఎన్‌డీఆర్‌ఎఫ్, డీఆర్‌ఎఫ్ బలగాలను అప్రమత్తం చేశారు. నగరంలోని మైదాన ప్రాంతంలో వరద ముంపునకు గురైన డివిజన్లు, రహదారులను ఉదయం నుంచి మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. రహదారులపై ప్రవహిస్తున్న వరదలో నడిచారు. 11వ డివిజన్‌లోని కవిరాజ్‌నగర్‌లోకి వరద నీరు రావడంతో.. మేయర్ ఆయా కుటుంబాల వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. 50వ డివిజన్‌లోని రాపర్తినగర్ సెంటర్‌లో ప్రధాన రహదారి పైకి నీరు చేరడంతో.. జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక కార్పొరేటర్లు రాపూరి శరత్‌కుమార్, సరిపూడి రమాదేవిలతో కలిసి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. రహదారులపై వరద ఎక్కువగా నిలిచి వాహనాల రవాణాకు అంతరాయం ఏర్పడడంతో.. కేఎంసీ నుంచి జేసీబీలను తెప్పించి వరద నీరు సజావుగా వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మైదాన డివిజన్లతో పాటు మున్నేరు పరివాహకంలోని పలు డివిజన్లలో పర్యటించారు. పోలీసు, రెవెన్యూ, కేఎంసీ, ఇరిగేషన్ శాఖలతో పాటు ఎన్‌డీఆర్‌ఎఫ్, డీఆర్‌ఎఫ్ సిబ్బందిని పరివాహక ప్రాంతంలో ఉంచారు. తొలి ప్రమాద హెచ్చరిక మేరకు మున్నేరు సమీపంలోని ప్రజల నివాసాల నుంచి ఖాళీ చేయించారు. అలాగే మున్నేరు వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కమిషనర్‌కు ఆదేశాలు జారీచేశారు. మంత్రి ఫోన్‌ద్వారా వరద ఉధృతి వివరాలను తెలుసుకున్నారు.

### ఒక్కసారిగా పెరిగిన వరద ఉధృతి

గతేడాది సెప్టెంబరు 1న వచ్చిన వరద ఉధృతి లాగే మొంథా తుపాన్ వరద ఉధృతి కూడా కనిపించింది. బుధవారం ఉదయం 11.45గంటలకు మున్నేరు బొక్కలగడ్డ వంతెన వద్ద కేవలం 8.5 అడుగులు మాత్రమే ఉంది. 12గంటలకు ఒక్కసారిగా 12అడుగులుగా నమోదైంది. ఇక మధ్యాహ్నం 1గంట నుంచి వరద తీవ్రత పెరిగింది. గంట గంటకూ పెరుగుతూ రాత్రి రాత్రి 10గంటలకు 21 అడుగులకు చేరింది. దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. మేయర్, కలెక్టర్, కమిషనర్ మున్నేరు పరివాహక ప్రాంతంలోని కార్పొరేటర్లతో మాట్లాడి ప్రజలను అప్రమత్తం చేశారు.

### పునరావాస కేంద్రాలకు తరలింపు

మున్నేరు పరివాహక ప్రాంతంలోని వెంకటేశ్వరనగర్, బొక్కలగడ్డ, ప్రకాశ్‌నగర్, దంసలాపురంలో కేఎంసీ, రెవెన్యూ అధికారులు మైక్ ద్వారా ప్రజలకు ప్రచారం చేశారు. సాయంత్రం మేయర్ పునుకొల్లు నీరజ వెంకటేశ్వరనగర్, బొక్కలగడ్డకు వెళ్లి మున్నేరు పరివాహక ప్రాంతంలోని ప్రజలను కలిసి మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు సూచించిన విధంగా ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. నివాసాల్లోని సామాన్లను తరలించేందుకు, పిల్లలను, వృద్ధులను పునరావాస కేంద్రాలకు పంపేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్, డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎంతటి వరద విపత్తు వచ్చినా.. ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించారు. ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నయాబజార్ పాఠశాల, మహిళా డిగ్రీ కాలేజీ, రామన్నపేట హైస్కూల్, దంసలాపురం పాఠశాలలో రాజేంద్రనగర్ పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలి హెచ్చరిక మేరకు బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్, దంసలాపురం మున్నేరు పరివాహక ప్రాంతంలోని ప్రజలు తమ నివాసాలను ఖాళీ చేసి మైదాన ప్రాంతాలకు చేరుకుంటున్నారు.

**ముగ్గురు మావోయిస్టులకు..**

## రూ. 9. 50లక్షల అందజేత

కొత్తగూడెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.9.50లక్షల చెక్కులను బుధవారం ఎస్పీ రోహిత్ రాజు అందజేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా కాంకేర్‌కు చెందిన రామ్‌సింగ్ కొడే అలియాస్ నోటి మనీష్, లోకేష్, ఆకాష్‌కు రూ.5లక్షలు, బీజాపూర్ జిల్లాకు చెందిన ముచ్చికి సోందాల్ అలియాస్ నరేష్‌కు రూ.3.75లక్షలు, సుక్మా జిల్లాకు చెందిన సోడి భీమేకు రూ.75వేల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రివార్డు నగదును వారి పునరావాసం కోసం అందజేశామన్నారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుని వారితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయించారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మిగిలిన మావోయిస్టు నాయకులు, సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల తరుపున పోరాడాలని కోరారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా, స్థానిక పోలీసు అధికారుల ద్వారా కానీ, స్వయంగా ఎస్పీ ఎదుట కానీ లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందాల్సిన ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీసు శాఖ తరపున చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ పాల్గొన్నారు.


చెక్కులు అందుకున్న మావోయిస్టులతో భద్రాద్రి ఎస్పీ రోహిత్

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ముందస్తు చర్యల్లో నష్టాన్ని నివారించండి**
**సహాయక చర్యల్లో సీపీఐ శ్రేణులు భాగస్వామ్యం కావాలి**
**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మునిసిపల్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలశాఖ, వ్యవసాయ శాఖ, ప్రజారోగ్య, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పలు సూచనలు అందించారు. భారీ వర్షాలతో తీవ్రమైన నష్టం వాటిల్లే పరిస్థితులు ఉన్నందున ఆనష్టాన్ని నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని నష్టాన్ని నివారించాలని సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు తగిన సూచనలు అందించాలని కోరారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సమయంలో నిత్యం అందుబాటులో ఉండాలన్నారు.

## మొంథా.. ముంచింది..

(5వ పేజీ తరువాయి)

ఎత్తి వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

### వేల ఎకరాల్లో పంట నష్టం

తుఫాన్‌తో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. చేతికి వచ్చిన పంటలు చేలోనే దెబ్బతింటున్నాయి. ఖమ్మం జిల్లాలో సుమారు 50వేల ఎకరాల్లో వరి నేలకొరగ్గా.. మరో 50వేల ఎకరాల్లో పత్తి దెబ్బతిన్నట్టు అంచనా కల్లూరు, తల్లాడ, కూసుమంచి, కొణిజర్ల, చింతకాని, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, మధిర, ఏన్కూరు,బోనకల్, కారేపల్లి, కామేపల్లి, తదితర మండలాల్లో వరి, పత్తి పంటలు దెబ్బతిన్నది. ప్రస్తుతం వరి కొన్నిచోట్ల కంకి దశలో, మరి కొన్ని చోట్ల కోత దశలో ఉంగా.. పత్తి రెండోతీత దశలో ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వానలతో నాణ్యత దెబ్బతిని ఆశించిన ధరలు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇక కాత, పూత దశలో ఉన్న మిర్చిపంటలు కూడా దెబ్బతింటున్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లెందు, టేకులపల్లి, కామేపల్లి, మండలాల్లో మొక్కజొన్న తడిచింది. వరి పంట నేలకొరగగా, పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. దుమ్ముగూడెం మండలంలో వరిపంట నేలకొరగగా.. పత్తి చేలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో భారీ వర్షపాతం నమోదయింది. ఇక సింగరేణి వ్యాప్తంగా సుమారు లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.

## గిరిజన గురుకుల విద్యార్థికి ప్రతిభా పురస్కార్ అవార్డు

రఘునాథపాలెం,అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రఘునాథపాలెం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రతిభా పురస్కార్ అవార్డును పొందారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రతిభా పురస్కార్ అవార్డు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. 576 మార్కులతో డేగావత్ సంజీవ్ అవార్డును కైవసం చేసుకున్నారు. బుధవారం గురుకులంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు డేగావత్ సంజీవ్‌ను అభినందించారు.

## పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్‌బాబు

భద్రాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శిగా తోటమళ్ల సురేష్ బాబును రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.దామోదర్‌రెడ్డి, ఎస్.బిక్షంగౌడ్‌లు నియమించారు. ఈ మేరకు బుధవారం నియామకపు ఉత్తర్వులను విడుదల చేశారు. కాగా.. తనను రాష్ట్ర కార్యదర్శిగా నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దనికొండ శ్రీనివాసరావు, జిల్లా నాయకత్వానికి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సురేష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.



## అప్రమత్తంగా ఉండండి

**భారీ వర్షాల నేపథ్యంలో**
**కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**టోల్‌ఫ్రీ నెంబర్ 1077కు కాల్ చేయండి**
**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా.. అధికారులతో పాటు జిల్లా ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితులను అధిగమించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్న, వరదల్లో చిక్కుకుంటే కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1077కు కాల్ చేయాలని కోరారు.



కొణిజర్ల మండలంలోని పగిడేరు వాగు ఉధృతిని పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అలాగే 9063211298 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు అందించాలన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. తుఫాన్ కారణంగా జిల్లాలో గురువారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు. అలాగే ఆయన బుధవారం మున్నేటితో పాటు పలు ప్రాంతాల్లో వరద తీరును పర్యవేక్షించారు.

## రైళ్ల రద్దు.. దారి మళ్లింపు..

ఖమ్మంమామిళ్లగూడెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందు జాగ్రత్తగా రైల్వేశాఖ పలు రైళ్లను రద్దుచేసింది. భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ స్టేషన్‌లో పట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో కాజీపేట- విజయవాడ వయా ఖమ్మం మీదుగా వెళ్లే పలు రైళ్లను రద్దు చేశారు. అంతేకాక మరికొన్ని రైళ్లను దారిమళ్లించారు. ఈ క్రమంలో విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన వందేభారత్ రైలు బుధవారం ఉదయం 11గంటలకు ఖమ్మం రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. అప్పటికే డోర్నకల్ రైల్వేస్టేషన్‌లోకి నీళ్లు వచ్చాయన్న సమాచారంతో వందేభారత్ రైలును తిరిగి విజయవాడకు పంపి.. అక్కడి నుంచి మరో మార్గంలో హైదరాబాద్‌కు పంపారు. కాట్రా నుంచి కన్యాకుమారి వెళ్లాల్సిన 16318 రైలును గుంతకల్ మీదుగా రేణిగుంటకు మళ్లించారు. రామేశ్వరం ఫిరోజ్‌పూర్ 20497రైలును కూడా విజయవాడ, దువ్వాడ మీదుగా విజయనగరం, టిట్లాఘర్, రాయపూర్ మీదుగా మళ్లించారు. ఆదిలాబాద్ తిరుపతి 17406ఎక్స్‌ప్రెస్ రైలును పగిడిపల్లి గుంటూరు మీదుగా తెనాలి నుంచి దారిమళ్లించినట్లు అధికారులు తెలిపారు. తుఫాన్ కారణంగా రద్దీగా ఉండే ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు లేక వెలవెలపోయింది. డోర్నకల్ రైల్వేస్టేషన్ వద్ద నీరుపోయి ట్రాక్‌లను పునరుద్ధరించిన తర్వాతే తిరిగి రైళ్ల రాకపోకలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.



నిర్మానుష్యంగా ఖమ్మం రైల్వేస్టేషన్

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సునిల్‌దత్, ఖమ్మం పోలీస్ కమిషనర్**



ఖమ్మంక్రైం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునిల్‌దత్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉప్పొంగుతున్నాయని, నీట మునిగిన చప్టాలు, రోడ్లను దాటే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, పశువుల కాపరులు చెరువులు, వాగులు దాటొద్దని సూచించారు. యువత ప్రవాహాల వద్ద సెల్ఫీల కోసం ప్రయత్నించి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, స్థానిక పోలీసులకు, పోలీసు కంట్రోల్ రూం, కలెక్టరేట్‌లోని టోల్‌ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

# మొంథా.. ముసురు వాన రోజంతా..

**ఉమ్మడి జిల్లాలో విస్తారంగా వర్షం**
**నీటిపాలైన పంటలు.. ఉప్పొంగిన వాగులు**

**ఏపీని కుదిపేసిన మొంథా తుఫాన్ ప్రభావం ఆ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాపై తీవ్రంగా పడింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం రోజంతా ముసురు వాన పడటంతో జనజీవనం స్తంభించింది. దీనికి తోడు ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చల్లదనానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ వానలతో చేతికొచ్చిన పంటలు నీటిపాలవుతున్నాయిటు. ముఖ్యంగా వరి, పత్తి, మిరప, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఇరుజిల్లాలోని వాగులు ఉప్పొంగుతుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.**

ఖమ్మం మున్నేరు వద్ద పరిస్థితిని తెలుసుకుంటున్న కలెక్టర్ అనుదీప్, కమిషనర్ అభిషేక్



పునరావాస కేంద్రంలో ముంపు వాసులతో మాట్లాడుతున్న ఖమ్మం మేయర్ నీరజ



మున్నేరు తీర ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం





కొణిజర్లలో దెబ్బతిన్న పత్తిపంట, నీరు చేరిన దృశ్యం



జూలూరుపాడు మండలం బేతాళపాడు -పడమటనర్సాపురం మధ్య పొంగిపొర్లిన పెద్దవాగు

పాలేరు జలాశయాన్ని పరిశీలిస్తున్న ఇరిగేషన్ శాఖ ఖమ్మంసర్కిల్ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు



జూలూరుపాడు మండలం చింతల తండాలో నేలవాలిన వరి పంట



## ఆర్టీసీ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించండి

**- సరిరాం, ఆర్టీసీ రీజినల్ మేనేజర్, ఖమ్మం**



ఖమ్మం ఖానాపురం హవేలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎం సరిరాం ఉమ్మడి జిల్లాలోని డిపో మేనేజర్లకు, డ్రైవర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలో భారీవర్షాల కారణంగా రహదారులపై నీరు నిల్వ ఉండడం, వాగులు, కాలువలు, కల్వర్టులు ఉప్పొంగుతున్న క్రమంలో మరింత జాగ్రత్తలు వహించాలన్నారు. పోలీసు, రెవెన్యూ అధికారుల సూచన మేరకే సర్వీసులు నడపాలని సూచించారు.

## వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజులు సెలవు

**- 'మొంథా' ప్రభావంతో అధికారుల నిర్ణయం**



ఖమ్మం మార్కెట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): 'మొంథా' తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని వాతావరణ శాఖ సూచనల ప్రకారం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు గురు, శుక్రవారాలు వరుసగా రెండు రోజులు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ ప్రవీణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ తరువాత శని, ఆదివారాలు వారాంతపు సెలవులు ఉన్న నేపద్యంలో మార్కెట్‌లో క్రయ విక్రయాలు తిరిగి నవంబరు 3వ తేదీన సోమవారం నుంచి యథావిధిగా ఉంటాయని తెలిపారు. రైతులు మార్కెట్‌కు సెలవు విషయాన్ని గ్రహించాలని కోరారు.



## ఖమ్మం జిల్లాలో 3 సెం.మీ సగటు వర్షపాతం

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి విస్తారంగా వర్షంపడింది. బుధవారం కూడా ముసురు వాన పడటంతో జనజీవనం స్తంభించింది. విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. దీనికి తోడు చలిగాలులు వీయడంతో ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల రహదారులపై నీరు నిలవగా, అంతర్గత రోడ్లు బురద మయమయ్యాయి. మొత్తంగా ఖమ్మం జిల్లాలో 3సెం.మీ సగటు వర్షపాతం నమోదవగా కామేపల్లిలో అత్యధికంగా 9.3సెం.మీ, అతితక్కువగా మధిరలో 0.72 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఖమ్మంనగరంలో మయూరి సెంటర్, వినోదాటాకీస్ సెంటర్, మూడో టౌన్ పరిధిలోని డాబాలబజార్, బురదరాఘవాపురం ప్రాంతాలతో పాటు బైపాస్‌రోడు పై కొత్త బస్టాండు సమీపంలో మురుగునీరంతా రోడ్లపైకి చేరింది.

**జిల్లాలో నమోదైన వర్షపాతం ఇలా (మిల్లీమీటర్లలో)**

| మండలం | 3 గంటలకు | 5 గంటలకు |
|---|---|---|
| కామేపల్లి | 93.5 | 93.8 |
| సింగరేణి | 76.5 | 91.0 |
| తిరుమలాయపాలెం | 88.9 | 89.4 |
| ఖమ్మం రూరల్ | 61.8 | 61.8 |
| రఘునాధపాలెం | 43.1 | 43.3 |
| కూసుమంచి | 40.3 | 40.3 |
| ఖమ్మం అర్బన్ | 33.3 | 33.4 |
| నేలకొండపల్లి | 32.0 | 32.5 |
| ఏన్కూరు | 28.8 | 28.9 |
| ఎర్రుపాలెం | 17.8 | 17.8 |
| వైరా | 16.5 | 16.7 |
| తల్లాడ | 16.4 | 16.4 |
| చింతకాని | 15.2 | 15.2 |
| కల్లూరు | 13.0 | 13.0 |
| పెనుబల్లి | 11.3 | 11.3 |
| కొణిజర్ల | 9.6 | 9.7 |
| ముదిగొండ | 9.3 | 9.6 |
| వేంసూరు | 9.0 | 9.0 |
| బోనకల్ | 8.5 | 8.5 |
| సత్తుపల్లి | 7.3 | 7.3 |
| మధిర | 7.2 | 7.3 |
| **జిల్లా మొత్తం** | **639.3** | **56.2** |

## నిమ్మవాగులో కొట్టుకుపోయిన వ్యాను

**వాహనం సహా డ్రైవర్ మురళీకృష్ణ గల్లంతు**
**కొణిజర్ల- ఏన్కూరు మధ్య ఘటన**
**ఆచూకీ కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు**



గాలింపు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

కొణిజర్ల/ ఏన్కూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు బుధవారం కొణిజర్ల మండలం అంజనాపురం, ఏన్కూరు మండలం జన్నారం మధ్యగల నిమ్మవాగు ఉప్పొంగింది. ఆ వరద ఉధృతికి ఓ డీసీఎం వ్యాను అదుపుతప్పి కొట్టుకుపోగా.. క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్ ఆరేపల్లి మురళీకృష్ణ (32) గల్లంతయ్యాడు. స్థానికులు, కొణిజర్ల ఎస్ఐ సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం భారీ వర్షంతో నిమ్మవాగు పొంగి చప్టాపై నుంచి నీరు భారీగా ప్రవహిస్తోంది. అదే సమయంలో పల్లిపాడు వైపు నుంచి ఏన్కూరు వైపునకు వెళ్తున్న డీసీఎం వ్యాను వాగు మధ్యలోకి వెళ్లిన ఆగిపోయింది. బయట నుంచి స్థానికులు కేకలు వేసినా డ్రైవర్‌కు వినిపించకపోవడంతో అతడు వ్యాన్ సహా గల్లంతయ్యాడు. డ్రైవర్ స్వస్థలం అశ్వారావుపేటలోని మారుతినగర్‌గా గుర్తించామని ఎస్ఐ తెలిపారు. ఇతను అశ్వారావుపేట మండలంలోని నారంవారిగూడెంకు చెందిన వెంకటముత్యంకు చెందిన లారీపై డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని, ఈనెల 27న సోమవారం సుజాతనగర్‌లో పత్తిని లోడ్ చేసుకుని వరంగల్ వెళ్లి మంగళవారం సాయంత్రం దిగుమతి అనంతరం అక్కడే ఉండి.. బుధవారం ఉదయం సుజాతనగర్‌కు బయల్దేరి ప్రమాదానికి గురయ్యాడని తెలిపారు. గల్లంతైన మురళీకృష్ణకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. అతడు గల్లంతైన విషయం తెలుసుకుని కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**గాలింపు చర్యలు**

వాగులో డీసీఎం వ్యాను కొట్టుకుపోయిన విషయం తెలుసుకున్న పోలీసులు, అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన డ్రైవర్ మురళీకృష్ణ కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకూ లారీతో సహా డ్రైవర్ ఆచూకీ కూడా కనిపించలేదు. వాగులు పొంగి పొర్లుతున్నప్పుడు అధికారులు, పోలీసులు ప్రజలను అప్రమత్తం చేయకుండా ఏం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని కొణిజర్ల, ఏన్కూరు పోలీసులు సందర్శించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నా బండి ఆపు.. దిగి రా..

**స్థానికులు హెచ్చరిస్తున్నా ఆపదవైపు అడుగులేసిన డ్రైవర్**



మురళీకృష్ణ

కొణిజర్ల, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): 'అన్నా బండి ఆపు, దిగి రా.. దిగి రా' స్థానికులు హెచ్చరిస్తున్నా ఆ డ్రైవర్ ఆపద వైపు అడుగులేశాడు. వారి అరుపులు విని వ్యాను దిగి వచ్చి ఉంటే క్షేమంగా బయటపడేవాడని స్థానికులు చర్చించుకుంటు న్నారు. అశ్వారావుపేట నుంచి వరంగల్‌కు డీసీఎంలో పత్తిలోడు తీసుకెళ్లి దిగుమతి చేసి తిరిగి వస్తున్న క్రమంలో కొణిజర్ల మండలం అంజనాపురం దాటిన తర్వాత నిమ్మవాగు వద్ద వ్యానుతో సహా డ్రైవర్ ఆరేపల్లి మురళి గల్లంతైన విషయం విషాదాన్ని నింపింది. ఉదయం సమయంలో వాగు ఉధృతంగా వస్తున్నా మురళి తన వాహనంతో దాటే ప్రయత్నం చేస్తుండగా స్థానికులు వద్దని హెచ్చరించారు. అయినా వినిపించుకోకుండా మురళి వ్యానులు ముందుకు పోనివ్వగా చప్టా మధ్యలోకి వెళ్లే సరికి ఆగిపోయింది. అప్పటికీ వాహనం దిగిరావాలని స్థానికులు కేకలు వేశారు. కానీ వారి మాటలు వినిపించాయో లేదో.. వినిపించినా డ్రైవర్ పట్టించుకోలేదో తెలియదు కానీ వ్యానుతో పాటు ప్రవాహంలో కొట్టుకుపోయాడు. వ్యాను డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం చోటు చేసేకుందని ఎస్ఐ సూరజ్ తెలిపారు. రాత్రి వరకు కూడా గాలింపు చర్యలు చేట్టామని ఆచూకీ లభించలేదని ఆయన వెల్లడించారు.

## నిండుకుండలా 'కిన్నెరసాని'

- ఇన్‌ఫ్లో పది వేల క్యూసెక్కులు
- ఒక గేటు ఎత్తి నీరు విడుదల



పాల్వంచ రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కిన్నెరసాని జలాశయం నిండు కుండలా తొలకిసలాడుతుంది. మొంథా తుఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీరు భారీగా చేరడంతో బుధవారం నీటిమట్టం 406.30కు చేరింది. వరద ప్రభావం ఎక్కువ కావడంతో జలాశయం అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో పది వేల క్యూసెక్కుల నీరు జలాశయంకు చేరుతుండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని కిన్నెరసాని పరివాహక ప్రాంత ప్రజలు వాగులు దాటవద్దని, మైక్ ప్రచారం చేశారు. ఈ మేరకు మండల అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం అసలు సామర్థ్యం 407 అడుగులు కాగా 406.30 అడుగులకు నీరు చేరడంతో వరద ప్రభావాన్ని అంచనా వేసుకుంటూ జలాశయం గేట్లను ఎత్తే అవకాశం ఉంటుందని డ్యామ్ ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

## పోటెత్తిన పాలేరు..

- అలుగులు పారుతున్న జలాశయం
- ముందు జాగ్రత్తగా ఎస్కేప్ లాకులు ఎత్తివేత
- పరిశీలించిన ఇరిగేషన్ ఎస్ఈ మంగళపూడి
- ఆయకట్టులో నేలవాలిన వరి
- తుఫాన్ ప్రభావంతో రైతులకు అపార నష్టం

కూసుమంచి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాలేరు జలాశయానికి వరదనీరు పోటెత్తింది. దీంతో జలాశయం నీటి మట్టం గణనీయంగా పెరిగింది. సుమారు 11వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 21 అడుగులున్న నీటిమట్టం 22.5 అడుగులకు చేరుకుంది. ఈ మేరకు జలాశయం ఫాలింగ్ గేట్లు పడిపోయి అలుగులు పారుతోంది. పాలేరు జలాశయానికి పరివాహక ప్రాంతాల నుంచి సుమారు 11వేల క్యూసెక్కులు, మొదటిజోన్ నుంచి 1000 క్యూసెక్కులు నీరు చేరుతోంది. దీంతో అధికారులు ముందస్తుగా మొదటిజోన్ పరిధిలోని రంగుల బ్రిడ్జి వద్ద ఉన్న ఎస్కేప్ లాకులు ఎత్తి నీటిని వదులుతున్నారు. అయితే మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట ప్రాంతాల్లో ఇంకా భారీ వర్షాలు కురుస్తున్నందున రాత్రికి రాత్రి వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**ఎస్ఈ మంగళపూడి పరిశీలన**

పాలేరు జలాశయాన్ని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎస్ఈ మాట్లాడుతు ఇప్పటికే సాగర్ డ్యాం నుంచి నీటిని నిలిపివేసినట్లు తెలిపారు. జిల్లాలో జలాశయాల్లో నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటూ కిందిస్థాయి అధికారులకు సూచలను చేస్తున్నట్లు పేర్కొన్నారు. జలాశయాలకు చేరుతున్న నీటిని వచ్చింది వచ్చినట్లే దిగువకు వదులుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ ఎస్ఈ వెంకట్రాంనాయక్, ఈఈ రమేష్‌రెడ్డి ఉన్నారు.



పాలేరు జలాశయం ఫాలింగ్ గేట్ల నుంచి పరవళ్లు తొక్కుతున్న నీరు




ఆంధ్రజ్యోతి KHAMMAM CITY
గురువారం 30 అక్టోబరు 2025
● ఖమ్మం ● రఘునాథపాలెం
● ఖమ్మం రూరల్
● తిరుమలాయపాలెం
● కూసుమంచి
● నేలకొండపల్లి ● కామేపల్లి
ఖమ్మం సిటీ
ZONE
8


## వరద నివారణ చర్యలు చేపట్టాలి: సీపీఎం

ఖమ్మం అర్బన్ అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలో బైపాస్ రోడ్ నుంచి రాపర్తి నగర్ సెంటర్ వరకు వరద నివారణ చర్య లు చేపట్టాలని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ డిమాండ్ చేశారు. నగరంలో వరద పరిస్థితిని సీపీఎం బృందం బుధవారం పరిశీలించింది. ఈసందర్భంగా సీపీఎం నాయకులు పలు ప్రాంతాల్లో పర్యటించి వరద ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ నగరంలో పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి వరద సమస్యను నివారించాలన్నారు. మునిసిపల్ అధికారులు ఈప్రాంతాల్లో పర్యటించి వరద సమస్య నివారించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎంఏ జబ్బార్, ఎస్కే మీరాసాహెబ్, బోడపట్ల సుదర్శన్, జె. వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను కారణంగా మున్నేరు వరద పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రజలకు సూచించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా, కేబీఆర్‌నగర్ ప్రాంతాల్లోని మున్నేరు వరద ఉధృతిని బుధవారం కలెక్టర్ అనుదీప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాలను స్దిదం చేసినట్లు ఏదులాపురం కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో నరసింహరావు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలకు బాధితుల తరలింపు



కేంద్రంలో చిన్నారికి అన్నం తినిపిస్తున్న తల్లి

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మున్నేరు పరివాహక ప్రాంతంలోని ప్రజలను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచనల మేరకు నయాబజార్ పాఠశాల పునరవాస కేంద్రాలకు తరలించారు. బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, మోతి నగర్, ఎఫ్‌సీఐ గోడౌన్, దంసలాపురం ప్రాంతాలకు చెందిన 50కు పైగా స్థానిక కుటుంబాలను తరలించారు. అలాగే ఉపాధి, విద్యా కోసం ఖమ్మానికి వచ్చి మున్నేరు పరివాహక ప్రాంతంలో అద్దెకు ఉంటున్న ఏపీ, ఒరిస్సా, బీహర్‌కు చెందిన యువకులను కుటుంబాలను పునరవాస కేంద్రాలకు తరలించారు. వెయ్యి మంది వరకు భోజనాలు తయారు చేయించారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పునరవాస కేంద్రాలకు వెళ్లి అక్కడ ఉన్న వారితో మాట్లాడారు. కాగా జంతువులను సైతం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీడీఎంఏ నుంచి ఆదేశాలు రావడంతో ఓ కుక్కను పునరవాస కేంద్రానికి తరలించారు. కాగా ఈఈ కృష్ణలాల్, డీఆర్‌ఎఫ్ ఇన్‌చార్జి బెల్లం రాధిక, పట్టణ ప్రణాళిక అధికారి గంధం వసుందర తమ విభాగాల సిబ్బందితో మున్నేరు పరివాహక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్బన్ ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

# మొంథా ముసురు

**● ఆకేరు పై నుంచి వరద ప్రవాహం**

ఖమ్మం రూరల్: మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని గ్రామాల్లోని చెరువులు, వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఖమ్మం నుంచి మహబుబాబాద్ జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారిలోని ములకలపల్లి వద్ద ఉన్న పాత వంతెనపై నుంచి ఆకేరులో వరద ఉధృతి తీవ్రంగా ఉండటంతో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రాకపోకలను అధికారులు నిలిపివేశారు. తీర్దాల వద్ద మున్నేరు వరద ప్రవాహం భారీగా పెరుగుతుంది. తీర్దాల వద్ద ఉన్న ఆకేరు బ్రిడ్జిపై నుంచి వరద ప్రవాహం పొంగుతుంది. దీంతో ఖమ్మం నుండి గోళ్లపాడు మీదుగా తీర్దాల, మంగళగూడెం గ్రామాలకు వెళ్లే రహదారిని అధికారులు నిలిపి వేశారు. నాయుడుపేటలోని రాంలీల ఫంక్షన్ హాల్లో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

**● ఆందోళనలో రైతులు**

నేలకొండపల్లి/ కూసుమంచి/తిరుమలాయపాలెం: మొంతా తుఫాన్ ప్రభావంతో కోత కొచ్చిన వరి పొలాలు, ఈనిన పొలాలు నేలక్కరుచుకుని పోయాయి. ధాన్యపు గింజలు రాలి పోతున్నాయి. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేందుతున్నారు. కూసుమంచిలో నష్టపోయిన పంటలను ఏవో వాణి పరిశీలించారు. జరిగిన నష్టంపై ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు పేర్కొన్నారు. వర్షాల కారణంగా పలుగ్రామాల్లో చెరువులు మత్తడులు దుంకుతున్నాయి. తిరుమలాయపాలెంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.

**● ఉప్పొంగిన బుగ్గవాగు**

రఘునాథపాలెం: మండలంలోని వీఆర్ బంజర, పాపటపల్లి రహదారి మధ్యలో ఉన్న బుగ్గవాగు ముంథా తుపాన్ వరద నీటితో ఉప్పొంగింది. దీంతో డోర్నకల్, మహబాద్ నుంచి ఖమ్మం నగరానికి రాకపోకలు నిలిచిపోయాయి. సరిహద్దు జిల్లాల ప్రజలు సైతం ఖమ్మానికి వచ్చేందుకు అవకాశం లేక పోవటంతో వెను దిరగి ఇతర ప్రాంతాల నుంచి రవాణా చేశారు.

**● అప్రమత్తంగా ఉండాలి: జడ్పీ సీఈవో**

కామేపల్లి: తుపాన్ ప్రభావంతో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఖమ్మం జడ్పీ సీఈఓ దీక్షా రైనా అన్నారు. పొన్నెకల్ వద్ద బుగ్గవాగు ఉధృతిని పరిశీలించారు. ఎ గరిడేపల్లి వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగామునిపోయి ట్రాక్ అంచుల వరకు వరద నీరు చేరింది. కారేపల్లి సీఐ సాగర్ బుగ్గవాగును పరిశీలించారు. కామేపల్లి తహసీల్దార్, ఎంపీడీవో రవీందర్ ఎప్పడికప్పుడు వరద ఉధృతిని పరిశీలిస్తున్నారు.



కూసుమంచిలో నేలకొరిగిన వరి



కామేపల్లి: అధికారులతో జడ్పీ సీఈవో దీక్షా రైనా



తిరుమలాయపాలెంలో ఆకేరు వరద ప్రవాహం



పాత బస్టాండ్ ఆవరణలో నిలిచిన వర్షపు నీరు



కూసుమంచిలో నీటిలో మునిగిన వరిని పరిశీలిస్తున్న ఏవో



ఆరెగూడెంలో పడిపోయిన వరి వద్ద ఆందోళన చెందుతున్న రైతు



బైపాస్ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు



తిరుమలాయపాలెంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



తిరుమలాయపాలెంలో ఇళ్లలోకి చేరిన నీరు



రహదారిపై నుంచి ప్రవహిస్తున్న బుగ్గవాగు



ప్రయాణికులు లేక వెలవెలబోతున్న ఖమ్మం కొత్త బస్టాండ్



వర్షాలకు మూసిఉన్న గ్రానైట్ పరిశ్రమ

## 1న ఉచిత మెడికల్ క్యాంపు

ఖమ్మం అర్బన్ అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): బీవీకే, సీపీఎం టూటౌన్ కమిటీల ఆధ్వర్యంలో మంచికంటి హాల్‌లో నెలనెలా నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపు నవంబరు1 శనివారం రోజున నిర్వహిస్తామని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, బీవీకే మేనేజర్ వై. శ్రీనివాసరావులు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఇండస్ ఆస్పత్రి సౌజన్యంతో ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించే ఈ మెడికల్ క్యాంపులో పలు అనారోగ్య సమస్యలను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. పలు రక్తపరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు.

## బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలి

▸▸ అదనపు కలెక్టర్ శ్రీజ



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ , ప్రైవేటు ఆస్పత్రుల్లో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ బావుండాలని లేకుంటే ఆ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ హెచ్చరించారు. బుధవారం ఆమె కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణపై సమీక్షించారు. జిల్లాలో 37 ప్రభుత్వ వైద్య సంస్థలు, 592 ప్రైవేట్ ఆసుపత్రులు, ఒక వెటర్నరీ హాస్పిటల్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి లైసెన్స్ పొందాయన్నారు. బయో మెడికల్ వ్యర్థాల సేకరణ, రవాణా కోసం అదనంగా 4 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్యశాలలు బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వ్యర్థాలను మూల స్థాయిలోనే నాలుగు రంగుల కేటగిరీలలో (పసుపు, ఎరుపు, తెలుపు, నీలం) వేరు చేయాలని సూచించారు. మూడు విభాగాలు కలిసి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. వచ్చే నెల రెండవ వారంలో కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎం. నరేందర్, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఎం. కోటేశ్వరరావు, డీసీహెచ్‌ఎస్. డాక్టర్ రాజశేఖర్‌గౌడ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చందునాయక్, డాక్టర్ పి. వెంకటరమణ, డాక్టర్ పి. రామారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. రవీందర్, షారుఖ్ గజ్జర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పర్యావరణ ఇంజనీర్ ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి మహిళ మృతి

ఖమ్మం క్రైం, అక్టోబరు29(ఆంధ్రజ్యోతి): ఆటో బోల్తా పడి ఓమహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పోందుతూ మృతి చెందిన సంఘటనపై ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ నందు బుధవారం కేసు నమోదైంది. చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన గరిడేపల్లి వెంకటరమణ(59) ఈనెల 26న ఓ ఆటోలో వస్తుండగా గోపాలపురం వద్ద యూటర్న్ తీసుకుంటున్న సమయంలో ఆటోబోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు నగరంలోని ఓఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పోందుతూ బుధవారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీని సకాలంలో పూర్తి చేయాలి: జేసీ



జేసీ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న డీలర్లు

ఖమ్మం రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాలకు సన్న బియ్యం పంపిణీని సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా చేసే ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను ఖమ్మం పట్టణంలోని నర్తకి థియోటర్ వద్ద నుంచి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెంలోని గోదాంకు తరలించారు. దానిని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలం, చింతకాని మండలాలకు చెందిన రేషన్ దుకాణాలకు బియ్యం పంపిణీ ముత్తగూడెం ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచినే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న, జానిమియా, వెంకటనారాయణ, పాల్గొన్నారు.

## డీట్ వేదికను వినియోగించుకోవాలి

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : డీఈఈటీ వేదికను గిరిజన నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగించుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి తెలిపారు. నిరుద్యోగ గిరిజన యువతీయువకులు తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చ్ఛేంజి (డీఈఈటీ) ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో హెచ్‌టీటీపీఎస్//డీఈఈటీ.తెలంగాణ.జీవోవీ.ఇన్ ప్లాట్‌ఫారం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన యువతీయువకులు, ఎస్టీ ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## సృజనాత్మకత, ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ఎదగాలని హైదరాబాద్‌కు చెందిన సీఐటీడీ-ఎంఎస్ఎంఈ ప్రోగ్రామ్ ట్రైనర్ డాక్టర్ పీ.రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక నవభారత్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్ఫూర్తిని పెంపొందించి, స్వయుపాధి అవకాశాలను సృష్టించేందుకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. బిజినెస్ టెక్నిక్స్, ఐడీయాలను ఎలా అభివృద్ధి చేయాలి, ఎంఎస్ఎంఈ, భారత ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్థిక సహాయ పథకాలు, రుణ సదుపాయాలు, కొత్త ఆవిష్కకర్తల కోసం ఉన్న అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ గాదె నరసింహారెడ్డి, డైరెక్టర్ జీవీ.లింగారెడ్డి, ప్రిన్సిపాల్ ఎల్ఎస్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 'చాంబర్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం

ఖమ్మం మార్కెట్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): 'చాంబర్ ఆఫ్ కామర్స్' ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా నామినేషన్ల చివరి రోజు వర్తక సంఘ భవన్‌లో అధ్యక్ష, కార్యదర్శులుగా పోటీ చేస్తున్న మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, సోమా నర్సింహరావు(జీవై నరేష్)తో సహా మరో చెందిన 35 మంది సభ్యులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి, అడ్వకేట్ పీబీ. శ్రీరాములుకు అందజేశారు. మూడు రోజులుగా స్వీకరించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ నామినేషన్ కార్యక్రమంలో భాగంగా మొత్తం 76 పదవులకు గాను 118 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అయా మొత్తం నామినేషన్లలో అధ్యక్ష పదవికి నలుగురు, ఉపాధ్యక్ష పదవికి ఇద్దరు, ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు, సహాయ కార్యదర్శి పదవికి ఇద్దరు, కోశాధికారి పదవికి ముగ్గురు, సెంట్రల్ ఈసీ మెంబర్ పదవికి 10 మంది మిగిలిన శాఖలు కలిపి మొత్తం 95 మంది పోటీ దారులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ మెంతుల శ్రీశైలం, తల్లాడ రమేష్, ముత్యం ఉప్పల్ రావు పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.




ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందిస్తున్న వెంకటేశ్వరరావు

## కమ్మ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ మీట్

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): కమ్మ సంఘం ఆధ్వర్యంలో వైద్యులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, పరిచయాలు పెంచుకోవడం, అనుభవాలను పంచుకోవడం, భవిష్యత్ సేవా కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయడం లక్ష్యంగా మంగళవారం రాత్రి డాక్టర్స్ మీట్ ఉత్సాహంగా నిర్వహించారు. ఫ్రీ హెల్త్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ డ్రైవ్స్, హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ల రూపకల్పనపై వైద్యులు అభిప్రాయాలు పంచుకున్నారు. సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు కంభంపాటి నారాయణరావు, డాక్టర్ భాగం కిషన్‌రావు, సీనియర్ వైద్యులు అజయ్‌కుమార్, కన్నెకంటి శివరామ కృష్ణ, గురునాధరావు, మిక్కిలినేని విజయ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కమ్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం నాయకులు








ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్

TO-LET
ఖమ్మం - నెహ్రూనగర్, పాత రిజిస్ట్రేషన్ Office లైన్ నందు. H.No. 11-3-125/1 గల ఇల్లు 1st Floor నందు 1200. Sq Feets కమర్షియల్ & ఆఫీస్‌లకు అద్దెకు ఇవ్వబడును. Contact 9247798389
AJM-219867

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజా నిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

స్వదేశాగమనము/ విదేశీయానం. | పుట్టిన రోజు | వివాహ వార్షికోత్సవం | షష్టిపూర్తి | లీగల్ నోటీసులు | శ్రద్ధాంజలి | పదవీవిరమణ
వ్యాపార ప్రకటనల కోసం సంప్రదించవలసిన నెంబర్లు
4 Lines Classifieds Khammam + B-Kothagudem Dists 220/- Only Extra Line 45/- only
ఖమ్మం : 9985401672
ఖమ్మం 9985406151 9985401698
కొత్తగూడెం: 9985400885
భద్రాచలం: 9985411347





## 'ఆదర్శ' విద్యార్థినికి శ్రీరామ్ లైఫ్ ప్రతిభా పురస్కారం



పెనుబల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): టేకులపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన శీలం జయశ్రీ పదోతరగతిలో 579మార్కులు సాధించి జిల్లాస్థాయిలో టాపర్‌గా నిలిచి శ్రీరామ్ లైఫ్ ప్రతిభా పురస్కారాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ హైటెక్‌సిటీలో మంగళవారం జరిగిన శ్రీరామ్ లైఫ్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో శీలం జయశ్రీకి సర్టిఫికెట్, మెమోంటోపాటు రూ.30వేల నగదు అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనపర్చి అవార్డును అందుకున్న జయశ్రీని పాఠశాల ప్రిన్సిపాల్ రూపస్, ఉపాధ్యాయులు అభినందించారు.

# 'మొంథా'తో అంతా అతలాకుతలం

- పంటపొలాల్లోకి వరదనీరు
- గ్రామాల మధ్య స్తంభించిన రాకపోకలు
- మధిరలో ఆగిన పలు రైళ్లు
- అప్రమత్తంగా ఉండాలి.. కమిషనర్ సునీల్‌దత్

ముదిగొండ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో రైతులు, ప్రజలు అతలాకుతలమయ్యారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షం, ఈదురుగాలులతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంటపొలాలన్నీ నీటమునిగాయి. వరి నేలకొరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

వైరా: మొంథా తుఫాన్‌తో వైరాలో బుధవారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న ఎడతెరిపి భారీ వర్షాలతో ఎక్కడ చూసినా జలమయమైంది. వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టాన్ని దాటి పొంగి ప్రవహిస్తుంది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 18.3అడుగులు కాగా పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో వాగులు, వంకల నుంచి వరదనీరు వచ్చిచేరడంతో నీటిమట్టం 19.10అడుగులు దాటి పొంగి ప్రవహిస్తోంది. దాంతో రిజర్వాయర్ ఐదు అలుగుల నుంచి దాదాపు వేలాది క్యూసెక్కుల నీరు పరవళ్లు తొక్కుతుంది.

కొణిజర్ల: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జిల్లా కమిషర్ సునీల్‌దత్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని లాలాపురం వద్ద వర్షాలకు పొంగిప్రవహిస్తున్న పగిడేరు ఉధృతిని పరిశీలించారు.

బోనకల్: జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వానలు పడగా, బోనకల్ మండలంలో 9.34 సెంమీ అత్యధిక వర్షపాతం నమోదైంది. వాగులు, వంకలు, చెరువులు నిండు కుండలా మారాయి. ఈదురు గాలులకు వరి పొలాల్లో పంట నేలమట్టమైంది. పత్తితీతకు సిద్ధమైన పత్తి వర్షానికి కారిపోవడంతో ఒకవైపు గిట్టుబాటు ధర, మరోవైపు కూలీల కొరతతో పంట ఇంటికొచ్చే దారి కనిపించే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

సత్తుపల్లిరూరల్: మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో తమ కార్యాలయాన్ని సంప్రదించాలని మునిసిపల్ కమిషనర్ కొండ్రా నర్సింహ్మా తెలిపారు.

### ఓసీలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

మొంథా తుఫాన్ ఎఫెక్ట్ సత్తుపల్లిలోని సింగరేణి షైన్లపై ప్రభావం చూపింది. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు జేవీఆర్ ఓసీలో 25ఎంఎం వర్షపాతం నమోదవ్వగా 25వేల టన్నుల బొగ్గోత్పత్తికి, 1,50,000 క్యూబిక్ మిలియన్ల ఓబీ పనులు నిలిచాయి. అదేవిధంగా కిష్టారం ఓసీపీలో 29ఎంఎం వర్షపాతం నమోదుకాగా 10వేల టన్నుల బొగ్గోత్పత్తి, 50వేల క్యూబిక్ మిలియన్ల ఓబీ పనులు ఆగినట్లు పీవోలు ప్రహ్లాద్, ఎంవీ.నరసింహారావులు తెలిపారు.

మధిర: మొంథా తుఫాన్ ప్రభావంతో మధిరలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది గడిచిన 24 గంటల్లో మధిర మండల వ్యాప్తంగా 8 సెం.మీ వర్షపాతం నమోదు అయ్యింది. భారీ వర్షానికి మధిర పట్టణంలో ముస్లీం కాలనీ, రామనాథం కాలనీలలో ఇండ్ల లోకి వర్షం నీరు చేరింది. వర్షం కురిసినప్పుడల్లా తమకు ఇదే పరిస్థితి ఎదురవుతుందని స్థానికులు మధిర వైరా ప్రధాన రహదారి పై బైటాయించారు.

చింతకాని: మండల వ్యాప్తంగా బుధవారం ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. పలు లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. నాగులవంచ గ్రామ సమీపంలోని బండి రేవు వాగు పొంగి పాతర్లపాడు, రైల్వేకాలనీ, బోనకల్ మండలం రామాపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.



మధిర ముస్లిం కాలనీలో వరద ప్రాంతాలను సందర్శించిన సీపీఎం నాయకులు



వరద ప్రాంతాల్లో రక్షణ చర్యలు పరిశీలిస్తున్న సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్



బిల్లుపాడులో వాగు వరదనుపరిశీలించిన డీపీవో



వైరాలో నదివద్ద ట్రాక్టర్‌ను అడ్డుగాపెట్టిన దృశ్యం



బోనకల్‌లోని పెద్దబీరవల్లి వాగు వద్ద రాకపోకలు నిలిపివేసిన దృశ్యం



ఖమ్మం-కోదాడ రహదారిపై చెట్టు నేలకొరిగిన దృశ్యం



చింతకాని పరిధిలో రోడ్డుపై పడిన చెట్లను తొలగిస్తున్న పోలీసులు



కొణిజర్లలో ప్రజలతో మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్



నిర్మాణ అనుమతులపై గృహ యాజమానికి అవగాహన కల్పిస్తున్న టీపీవో బాస్కర్

## నిర్మాణ అనుమతులకు 'బిల్డ్ నౌ' వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

కల్లూరు, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మునిసిపాలిటీ పరిధిలో ఇకపై నిర్మాణ అనుమతుల కోసం బిల్డ్ నౌ వెబ్‌సైట్‌లో మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని కల్లూరు మునిసిపాలిటీ కమిషనర్ ఏ.సంపత్‌కుమార్, టీపీవో ఈ.భాస్కర్‌లు నూతన గృహనిర్మాణ యాజమానులను కోరారు. ఈ సందర్భంగా బుధవారం కల్లూరులో మునిసిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారి ఇటిక్యాల భాస్కర్‌తోపాటు సిబ్బందిలు కలిసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. 75 గజాల లోపు స్థలంలో 2 అంతస్థుల వరకు నిర్మించే రెసిడెన్షియల్ భవనాలకు కేవలం ఒక్క రూపాయితో సత్వర రిజిస్ట్రేషన్ విధానంలో తక్షణ అనుమతి వస్తుందని వివరించారు. ఎలాంటి ఇంజనీరింగ్‌ప్లాన్ అవసరం లేకుండా 16-8-2020 లోపు రిజిస్ట్రేషన్ అయిన లింక్ డ్యాకుమెంట్ గల దస్తావేజులు, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ అప్లోడ్ చేయాలని నిర్మాణ యాజమానులకు సూచించారు. 598 చదరపు గజాల కంటే తక్కువ వైశాల్యం గల స్థలంలో 2 అంతస్థుల లోపు నివాస భవనాలకు అప్లికేషన్‌తో పాటుగా ఫీజు ఆన్లైన్‌లో చెల్లిస్తే సత్వర అప్రూవల్ విభాగంలో తక్షణ అనుమతి వస్తుందని టీపీవో భాస్కర్ వివరించారు. ఇంకాను కమర్షియల్ భవనాలకు 598 చదరపు గజాలు దాటిన స్థలంలో నిర్మించే నివాస భవనాలకు, 3 అంతస్థుల పైగా నిర్మించే నివాస భవనాలకు, అన్నీ కమర్షియల్ భనవనాలకు 10 శాతం మార్టిగేజ్ చేయాల్సి ఉంటుందని యాజమానులకు తెలిపారు. దరఖాస్తులను తమ ఇంటి నుంచి కాని, మీ సేవ కేంద్రం నుంచి సమర్పించాలని కోరారు. వివరాలకు మునిసిపాలిటీ కార్యాలయంలో సంప్రదించాల్సి ఉంటుదని చెప్పారు.

## 1న ఉచిత వైద్య శిబిరం

ఖమ్మం అర్బన్ అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి)బీవీకే , సీపీఎం టూటౌన్ కమిటీల ఆధ్వర్యంలో మంచికంటి హాల్‌లో నెలనెలా నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపు నవంబరు 1న నిర్వహిస్తామని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, బీవీకే మేనేజర్ వై. శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇండస్ హాస్పటల్ సౌజన్యంతో ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించే ఈ మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్, తదితర అనారోగ్య సమస్యలను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. పలు రక్తపరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు.



అవగాహన కల్పిస్తున్న ప్రోగ్రామ్ ట్రైనర్ డాక్టర్ రవికుమార్

## సృజనాత్మకత, ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ఎదగాలని హైదరాబాద్‌కు చెందిన సీబిటీ డీ-ఎంఎస్ఎంఈ ప్రోగ్రామ్ ట్రైనర్ డాక్టర్ పీ. రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక నవభారత్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పై కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్ఫూర్తిని పెంపొందించి, స్వీయ ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. బిజినెస్ టెక్నిక్స్, ఐడీయాలను ఎలా అభివృద్ధి చేయాలి, ఎంఎస్ఎంఈ, భారత ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్థిక సహాయ పథకాలు, రుణ సదుపాయాలు, కొత్త ఆవిష్కర్తల కోసం ఉన్న అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ గాదె నరసింహారెడ్డి, డైరెక్టర్ జీవీ.లింగారెడ్డి, ప్రిన్సిపాల్ ఎల్‌ఎస్.రెడ్డి, అధ్యాపకులు జీ.రాజా పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత



కుటుంబసభ్యులకు సుశీలను అప్పగిస్తున్న ఎస్‌ఐ రామారావు

వైరా, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటినుంచి చెప్పకుండా బయటకు వెళ్లిపోయిన ఓ మహిళను పోలీసులు పట్టుకొని కుటుంబసభ్యులకు అప్పగించిన ఉదంతమిది. వైరా ఎస్‌ఐ పుష్పాల రామారావు ప్రత్యేక శ్రద్ధతో ఇంటి నుంచి వెళ్లిపోయిన దరావత్ సుశీల(60)ను బుధవారం అప్పగించారు. వైరాలోని శాంతినగర్‌కు చెందిన సుశీల మంగళవారం తన ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. వెంటనే కుటుంబసభ్యులు వైరా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ రామారావు స్పందించి సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో విజయవాడ రైల్వేస్టేషన్ లో ఉన్న ఆమెను గుర్తించి పట్టుకున్నారు. వైరా తీసుకువచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## లంకాసాగర్ ప్రాజెక్టును సందర్శించిన సబ్ కలెక్టర్

పెనుబల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మధ్యతరహా ప్రాజెక్టు అయిన లంకాసాగర్‌ను బుధవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు ప్రాంతంలోని వరద పరిస్థితులు, నీటి నిల్వస్థాయి, ప్రవాహ నియంత్రణ వ్యవస్థలు, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. ప్రాజెక్టు అలుగు పారుతుండటంతో జాగ్రత్తల కోసం పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు సందర్శనకు వెళ్లేందుకు రహదారి సక్రమంగా లేకపోవడంతో ద్విచక్రవాహనంపై ప్రాజెక్టు వద్దకు వెళ్లి పరిశీలించారు. తహసీల్దార్ ఎస్.శ్రీనివాస్‌యాదవ్, రైతులు పాల్గొన్నారు.



లంకాసాగర్ ప్రాజెక్టును సందర్శించి పలు సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్

## ఐకేపీ గ్రామదీపికపై ఫిర్యాదు

పెనుబల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలిగా పనిచేస్తున్న గ్రామదీపిక బొర్రా లీలాపై ఐకేపీ ఏపీఎం కల్పనకు పెనుబల్లి, గౌరారం గ్రామాలకు చెందిన రైతులు పలు ఆరోపణలతో బుధవారం ఫిర్యాదు చేశారు. పెనుబల్లి, గౌరారం గ్రామాల రెవెన్యూ పరిధిలోని రైతులు ఐకేపీ సెంటర్ నిర్వహిస్తున్న గ్రామదీపిక లీలా సెంటర్లో ధాన్యం కొనుగోలు మొదలు పెట్టిన దగ్గరి నుంచి ఆమె కేంద్రాన్ని నిర్వహిస్తోంది. కేంద్రం నిర్వహణలో సీరియల్‌లో ఉంచిన రైతుల ధాన్యాన్ని కాంటా వేయకుండా రైస్‌మిల్లుల యజమానులతో మాట్లాడుకొని తేమ ఉన్నా లేకపోయినా బస్తాకు ఏడెనిమిది కేజీలు తరుగు తీసుకుంటుందని, రైతులకు బ్యాంకులో ఖాతాలు లేని వారి నగదును ఆమె ఖాతాలో వేయించుకొని డబ్బులు కమీషన్ తీసుకొని ఇబ్బందులకు గురిచేస్తుందని, ఎవరైనా ప్రశ్నిస్తే వారి ధాన్యం బాగోలేదని, తేమశాతం ఎక్కువ ఉందనే నెపంతో ఇబ్బందులకు గురిచేసిందని, కాంటాలు వేసిన వారి వద్ద నుంచి కమీషన్ తీసుకుంటుందని తాము కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకురాలేకపోతున్నామని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమవుతుందని ఆమె వలన రైతులమైన తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలు లీలాను తొలగించి ఆమెపై చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహణకు కొత్త వారిని నియమించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో జి.నాగేశ్వరరావు, సీహెచ్.చలమయ్య, జి.చెన్నారావు, నాగేశ్వరావు, వంగా వెంకటేశ్వరరావు, ఎం.నర్సింహారావు, వి.చెన్నారావు, చీపు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, నర్సింహారావు ఉన్నారు.

## ఖమ్మం బైపాస్ రోడ్‌లో వరద నివారణ చర్యలు చేపట్టాలి

ఖమ్మం అర్బన్ అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలో బైపాస్ రోడ్ నుంచి రాపర్తి నగర్ సెంటర్ వరకు వరద నివారణ చర్యలు చేపట్టాలని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ డిమాండ్ చేశారు. నగరంలో వరద పరిస్థితిని సీపీఎం బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు పలు ప్రాంతాల్లో పర్యటించి వరద ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ.. నగరంలో పటిష్టమైన డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి వరద సమస్యనివారించాలన్నారు. బైపాస్ రోడ్ వర్షం వచ్చిన ప్రతిసారి చెరువును తలపిస్తోందన్నారు. మునిసిపల్ అధికారులు ఈప్రాంతాల్లో పర్యటించి వరద సమస్య నివారించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎంఏ జబ్బార్, ఎస్‌కే మీరాసాహెబ్, బోడపట్ల సుదర్శన్, జె.వెంకన్నబాబు పాల్గొన్నారు.






# నేడు సత్తుపల్లిలో మహాపడిపూజ

- టీజీఐడీసీ చైర్మన్ విజయబాబు

సత్తుపల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి జేవీఆర్ పార్క్ సమీపంలోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి ఆలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా నేడు మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం సాయిబాలాజీ ఫంక్షన్‌లో చేపట్టే ఈ మహాపడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, భక్తులు, ప్రజలు హాజరవ్వాలని టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు కోరారు. కేరళతంత్రి బ్రహ్మశ్రీ మధుసూదనన్ నంబూద్రి, ఆలయ ప్రధాన అర్చకుడు వెంకట్ సురేష్ ఆచార్యులచే మహా పడి పూజ నిర్వహిస్తుండగా బుధవారం అయ్యగారిపేటకు చెందిన శ్రీ భక్తాంజనేయ స్వామి భక్తబృందంచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, మండాలపాడుకు చెందిన శ్రీ భోగి మోహనరావు, పావతిలచే స్వామి వారి ఏకనామం ఆద్యాంతం అలరించింది. గురుస్వామి శ్రీ ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ, శ్రీ డోలక్ సుబ్బారావు స్వామి శిష్యబృందాలచే సంకీర్తనలు చేయనుండా కేరళ వారిచే చెండా వాయిద్యం ఈ మహాపడి పూజలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అదేవిధంగా భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేయనుండగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వహకులు దోసపాటి అమర లింగేశ్వరరావు, బొంతు శ్రీనివాసరావు, గుండు ఉమామహేశ్వరరావులు కోరారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు



వైద్యాధికారులతో సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

## బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ బావుండాలి

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ బావుండాలని లేకుంటే ఆ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ హెచ్చరించారు. వైద్య కార్యకలాపాల ద్వారా ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సురక్షితంగా నిర్వహిస్తే ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణ రక్షణను కాపాడడం సాధ్యమవుతుందన్నారు. బుధవారం ఆమె కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణపై సమీక్షించారు. జిల్లాలో 37 ప్రభుత్వ వైద్య సంస్థలు, 592 ప్రైవేట్ ఆసుపత్రులు, ఒక వెటర్నరీ హాస్పిటల్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి లైసెన్స్ పొందాయన్నారు. వైద్యశాలలు బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, వ్యర్థాలను మూల స్థాయిలోనే నాలుగు రంగుల కేటగిరీలలో (పసుపు, ఎరుపు, తెలుపు, నీలం) వేరు చేయాలని సూచించారు. మూడు విభాగాలు కలిసి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. వచ్చే నెల రెండవ వారంలో కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా జిల్లా వ్యాప్తంగా వైద్య వ్యర్థాల సక్రమ నిర్వహణను సక్రమం చేసేలా తద్వారా పర్యావరణ పరిరక్షణకు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.





ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్

TO-LET
ఖమ్మం - నెహ్రూనగర్, పాత రిజిస్ట్రేషన్ Office లైన్ నందు. H.No. 11-3-125/1 గల ఇల్లు 1st Floor నందు 1200. Sq Feets కమర్షియల్ & ఆఫీస్‌లకు అద్దెకు ఇవ్వబడును. Contact 9247798389
AJM-219867

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజా నిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

స్వదేశాగమనము/ విదేశీయానం, | పుట్టిన రోజు | వివాహ వార్షికోత్సవం
షష్టిపూర్తి | లీగల్ నోటీసులు | శ్రద్ధాంజలి
పదవీవిరమణ | వ్యాపార ప్రకటనల కోసం సంప్రదించవలసిన నెంబర్లు
4 Lines Classifieds Khammam + B-Kothagudem Dists 220/- Only Extra Line 45/- only
ఖమ్మం : 9985401672
ఖమ్మం 9985406151 9985401698
కొత్తగూడెం: 9985400885
భద్రాచలం: 9985411347


## వృక్ష విలాపం

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వృక్షం ప్రత్యక్ష దైవం అంటారు. కానీ అవేమీ సత్తుపల్లిలో కానరావడం లేదు. నీడనిచ్చే.. ఆక్సిజన్ పంచే పచ్చని వృక్షాలను.. బొగ్గు, ఇటుకల బట్టీలు, వంటచెరుకు కోసం మాత్రమే భారీ వృక్షాలు, చెట్ల కొమ్మలను తరచూ నరికి వేస్తున్నారు. ఇప్పటికే సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో సింగరేణి కారణంగా అటవీ ప్రాంతం కనుమరుగవ్వగా పట్టణంలో సింగరేణితోపాటు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో అవెన్యూ ప్లాంటేషన్‌ను ప్రతిఏటా చేపడుతున్నారు. అయితే కొమ్మలతో భారీగా విస్తరించిన చెట్లు సమీపంలో పైన విద్యుత్ తీగలు ఉన్న కారణంగా విద్యుత్ శాఖ జంగిల్ కటింగ్ పేరుతో నరికి వేస్తున్నారు. అదేవిధంగా స్థానిక సబ్ స్టేషన్ నుంచి జేవీఆర్ ఓసీ పీఓ కార్యాలయాని కి వెళ్లే మార్గంలో భారీవృక్షాలను అకారణంగా నిర్ధాక్షిణ్యంగా నరికి వేశారు. దీంతో పర్యావరణ ప్రేమికులు, సమీప ప్రాంత ప్రజలు ఇదేమీటని ప్రశ్నిస్తున్నారు. ఈ వృక్షాలను బొగ్గు, ఇటుక బట్టీలకు, వంటచెరుకు కోసం విక్రయిస్తుంటారని, ఎవరి స్వలాభం కోసం నరుకుతున్నారో అర్థం కావడంలేదని, ఏళ్లనాటి వృక్షాలను ఒక్క క్షణంలో నరికి వేస్తుంటే మొక్కలు నాటిన తర్వాత అవి చెట్లుగా పెరిగితే ఇలా నరుతున్నారు. దీంతో చెట్ల పెంపకం ఆవశ్యకత, లక్ష్యం నీరుగారిపోతోందని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



జేవీఆర్ ఓసీ పీవో కార్యాలయానికి వెళ్లేదారిలో చెట్లు నరకగా కనిపిస్తున్న మొదళ్లు, చెట్ల కొమ్మలు

